# ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

**• ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి • నల్లగొండలో 363 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల అందజేత**

నల్లగొండ, అక్టోబర్ 3: ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని, వారికి పెండ్లి సమయంలో కట్నం సమస్య రావొద్దని మేనమామలా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నాడని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం వివిధ మండలాలకు సంబంధించి 363 మందికి రూ.3,63,42,108 కోట్ల విలువ చేసే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 393 మందికి జీఓ 58 ప్రకారం 393 మందికి ఇండ్ల పట్టాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ ఆడబిడ్డ పుట్టిన తర్వాత చదువుకు ఇబ్బంది పడొద్దని గురుకులాలు, కాన్పు సమయంలో కేసీఆర్ కిట్ లాంటివి ఇచ్చి నిత్యం వారి సంక్షేమం కోసమే పాటు పడుతున్నట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి ద్వారా తాను ఎమ్మెల్యేగా గెలపొందిన దగ్గర నుంచి ఇప్పటి దాక 13వేల మందికి ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. నేడు రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ అందాయని, ఫలం అందని గడపే లేదని అన్నారు. ఇంత సంతృప్తిగా ఉన్న రాష్ట్రంలో పాలన ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తూ విషం చిమ్ముతున్నట్లు తెలిపారు.

కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి ఒక్క రూపాయ కూడా ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మకుండా మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి

## మరోసారి అవకాశమివ్వండి నల్లగొండను మరింత అభివృద్ధి చేస్తా

- మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయడంపై కృతజ్ఞతలు
- ఒక్కరోజే రూ.913 కోట్ల అభివృద్ధి పనులు జరుగడం జిల్లా చరిత్రలోనే మైలురాయి
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ : నల్లగొండ ప్రజలు దీవించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తానను మరో సారి శాసన సభకు పంపిస్తే నల్లగొండను మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. క్యాంపుకార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నల్లగొండను అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనకు వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేసినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒకే రోజు రూ.913 కోట్లతో అభివృద్ధి శంకుస్థాపనకు సంబంధించిన పనులు జరగలేదని ఈ రోజు చరిత్రలో ఒక మైలు రాయిగా మిగిలి పోతుందన్నారు. నల్లగొండను దత్తత తీసుకోని అభివృద్ధి చేస్తానని సీఎం కేసీఆర్ మాటకు అనుగుణంగా నల్లగొండకు నిధులు రావడం..దానికి మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో నల్లగొండ శరవేగంగా అభివృద్ధి అవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులు పూర్తి కావడానికి మరో రెండేండ్ల సమయం పట్టనున్న నేపద్యంలో రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు నల్లగొండలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

ఒక మనిషి ప్రేమతో సొంత ఇల్లు ఎలా కట్టుకుంటాడో అంతే ప్రేమతో ఈ నల్లగొండను తీర్చిదిద్దుతున్నానని తనకు నల్లగొండ అభివృద్ధే తప్ప ఎలాంటి వ్యాపకం లేదని అన్నారు. సభ ఎలాంటి ఆటంకం లేకుండా ప్రశాంతంగా జరగడానికి కృషి చేసిన పోలీస్ యంత్రాంగం, మున్సిపల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, లొడంగి గోవర్ధన్, పూజిత శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, షమీ పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లకు సీసీఐ కేంద్రాలు సిద్ధం

- ప్రతి రైతులు ఆధార్‌ను అప్‌డేట్, బ్యాంకు లింక్ చేసుకోవాలి
- క్వింటాకు రూ.7,020గా మద్దతు ధర నిర్ణయం
- మార్కెటింగ్ ఏడీ శ్రీకాంత్

నల్లగొండ, అక్టోబర్ 3: పత్తి రైతులు పంటను దళారులకు అమ్మకుండా ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) లోనే విక్రయించి మద్దతు దర పొందాలని జిల్లా మార్కెటింగ్ ఏడీ శ్రీకాంత్ రైతులకు సూచించారు. స్థానిక మార్కెటింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఈ సారి పత్తి క్వింటాకు రూ.7,020 చెల్లిస్తున్నందున రైతులు ఎవరైనా దళారులకు అంతకన్నా తక్కువ అమ్మి నష్టపోవద్దని అన్నారు. అయితే పత్తి విక్రయించాలి అనే రైతులు తమ ఆధార్ కార్డును మీ సేవా కేంద్రాల్లో అప్‌డేట్ చేయించుకోని బ్యాంకు లింక్ చేయించుకోవాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది 5.66 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా 39.44 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి కానున్నట్లు వ్యవసాయశాఖ అంచనా వేసినట్లు తెలిపారు. ఇందుకు జిల్లా వ్యాప్తంగా నల్లగొండతో పాటు మల్లేపల్లి, మాల్, చండూర్, నకిరేకల్, చిట్యా ల, శాలిగౌరారం జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గతేడాది క్వింటా రూ.6,380గా ఉంటే ఈ సారి రూ. 7,020గా చేసినట్లు తెలిపారు. ప్రతి సీసీఐ కేంద్రం మార్కెటింగ్ యంత్రాంగం పరిధిలో పని చేస్తున్నదని అక్కడే పత్తి విక్రయించి మద్దతు ధర పొందాలే తప్ప బహిరంగ మార్కెట్‌లో అంతకంటే తక్కువ అమ్మి నష్టపోవద్దని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెటింగ్ ఏడీ శ్రీకాంత్

## టీజీజేఎల్ఏ జిల్లా కార్యవర్గం

రామగిరి, అక్టోబర్ 3: గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్(టీజీజేఎల్ఏ-475) జిల్లా కొత్త కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఈ. శ్రీరజినీ కాంత్, ప్రధానకార్యదర్శిగా లింగమూర్తి, కోశాధికారిగా సీహెచ్.వెంకటయ్య, ప్రచారకార్యదర్శిగా శ్రీరామోజు హరికృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎం.వెంకన్న, రామకృష్ణ, సంతోష్ కుమార్, మహిళా కార్యదర్శిగా లక్ష్మీప్రసన్న కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కర్నాటి శ్రీను పాల్గొన్నారు.



రజినీకాంత్, హరి కృష్ణ

## పైపులైన్ పనులు ప్రారంభం

మునుగోడు,అక్టోబర్ 3 : గుండ్లోరిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద నివాసం ఉంటున్న కుటుంబాలకు సాగర్ నీటి సరఫరా కోసం జిల్లా సాంఘిక సంక్షే మ శాఖ స్థాయీ సంఘం చైర్‌పర్సన్ నారబోయిన స్వరూ పారాణీరవి ముదిరాజ్ నిధులు రూ.1.50 లక్షలు మంజూరు చేశారు. దాంతో పైపులైన్ పనులను సర్పంచ్ పల్లెబోయిన యాదయ్య మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈద నిర్మలాశరత్‌బాబు, బీఆర్ఎస్ మండల జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు, వార్డు సభ్యులు బొల్లం పుష్పలత, బీఆర్ఎస్ నాయకులు ఆవుల శ్రీనయ్య, వర్కాల నర్సింహ, వర్రె ఆంజయ్య,విష్ణు పాల్గొన్నారు.



పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ యాదయ్య

# ఉపాధ్యాయుల బదిలీలకు షెడ్యూల్ విడుదల

- నేటి వరకు స్పాజ్ పాయింట్స్, ఇతర అంశాల అప్పీల్‌కు అవకాశం

రామగిరి, అక్టోబర్ 3: ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ ప్రక్రియ వేగంగా సాగుతున్నది. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్స్ (లోకల్ బాడీ), ఎస్‌జీటీ , తత్సమాన కేటగిరి వెల్లడించారు.

### ఉపాధ్యాయులు వీటిని పాటించాలి

- ఈనెల 3, 4న జీవిత భాగస్వామి(స్పాజ్) పాయింట్స్ తొలగించుకోవడానికి, నమోదు చేసుకోవడానికి, హెచ్‌ఆర్‌ఎంఎస్ నందు డీఎస్‌సీ ర్యాంకు నమోదు, సరిచేసుకోవడానికి అవకాశం కల్పించారు.
- సరైన ఆధారాలతో జతచేస్తూ అప్పీలు చేయాలి. ఈనెల 4న తర్వాత ఎలాంటి అప్పీలు స్వీకరించరు. 5న బదిలీలకు సంబంధించి న తుది సీనియార్టీ జాబితా విడుదల చేసి డీఈఓ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు.
- ఈనెల 6, 7న ఉపాధ్యాయులు బదిలీలకై వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది.
- ఈనెల 8వరకు వెబ్ ఆప్షన్స్ ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించారు.
- అలాగే స్పాజ్ కేటగిరి కింద దరఖాస్తు చేసే ఉపాధ్యాయులు వారి భర్త, భార్య పని చేస్తున్న పాఠశాల వైపు ఉన్న ఖాళీలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. లేని పక్షంలో వారి బదిలీని రద్దు చేస్తూ, స్పాజ్ పాయింట్లు తొలిగిస్తారు. ఆ తర్వాత మిగిలిన ఖాళీల్లో వారికి పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు.

## డీవీఎంలో స్వచ్ఛతా హీ సేవ

రామగిరి, అక్టోబర్ 3 : నల్లగొండలోని చర్లపల్లిలో గల డీవీఎం విద్యా శిక్షణ కళాశాలలో మంగళవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, శ్రమదానం చేయడంతో పర్యావరణ పరిశుభ్రత నెలకొంటుందన్నారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణంలోని చెత్తను తొలగించడంతోపాటు పిచ్చిమొక్కలను తొలగించారు.కార్యక్రమంలో డీవీఎం ఎంఈడీ, బీఈడీ, డీఈడీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా పి.గంగాధర్‌రావు, బి.నారాయణరెడ్డి, బి.రామకృష్ణ, విద్యా సంస్థల సూపరింటెండెంట్ చొల్లేటి శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు


यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

**స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ శాఖ, హైదరాబాద్**
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్ - 500095.
మొబైల్ నం. 8008705345, 9982011143.
ఇ-మెయిల్: ubin0812048@unionbankofindia.bank

**మెగా ఇ-వేలం**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం కూడా దిగువ తెలియజేయబడినవి.

**ఇ-వేలం తేది మరియు సమయం: 27-10-2023, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**

**రుణగ్రహీత: M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్, గ్యారంటార్లు: 1) శ్రీమతి పోచిమరెడ్డి అరుణ కుమారి, భర్త శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి, 2) శ్రీ నర్రావుల గంగిరెడ్డి, తండ్రి గంగిరెడ్డి, 3) శ్రీమతి నవ్య తేజ రాజంరెడ్డి భర్త శ్రీ పి. నరేన్ రామాంజుల రెడ్డి, 4) శ్రీ వెన్నపూస రాంరెడ్డి తండ్రి గంగిరెడ్డి, 5) శ్రీ పి. నరేన్ రామాంజుల రెడ్డి తండ్రి శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి, 6) శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తండ్రి శ్రీ పి. రామాంజుల రెడ్డి, 7) శ్రీమతి పి. పద్మావతి భర్త శ్రీ పి. చంద్ర ప్రతాప్ రెడ్డి. బకాయి మొత్తం: 31-03-2023 నాటికి రూ. 47,93,84,665.70 (నలభై ఏడు కోట్ల తొంభై మూడు లక్షల ఎనభై నాలుగు వేల ఆరువందల అరవై ఐదు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు. (22-05-2019 తేదీ గల డిమాండ్ నోటీసు ప్రకారం 22-5-2019 నాటికి బకాయి మొత్తం: రూ. 32,00,26,506.18పై. (ముప్పై రెండు కోట్ల ఇరవై ఆరు వేల ఐదు వందల ఆరు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు)

**స్థిరాస్తి వివరణ: ఆస్తి నం.2:** i) నల్గొండ జిల్లా- 508355, దామరచర్ల గ్రామం వద్ద గల **M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్**కు (ఆస్తి యజమాని) చెందిన ఫ్యాక్టరీ భూమి మరియు భవనం. **ఎ)** సర్వే నం. 750 లోని ఎ. 0.30 గుంటల విస్తీర్ణంగల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** చదలవాడ హన్మంత్‌రావుకు చెందిన భూమి, **దక్షిణం:** M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, **తూర్పు:** M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, **పడమర:** సర్వే నం. 761 లోని భూమి. **బి)** సర్వే నం. 737,739, 741, 742, 743 మరియు 744లోని ఎ. 14-1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మెత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** భూరెడ్డి సైదిరెడ్డి సిహెచ్. రాహుల్ రెడ్డి యొక్క సర్వే నం. 745, 744 & 746 మరియు మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 738లోని 40'రోడ్, **దక్షిణం:** వజీరాబాద్ శివారు, ఇండియా సిమెంట్స్ భూమి మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం. 742, **తూర్పు:** సిహెచ్. రాహుల్ రెడ్డి యొక్క సర్వే నం. 737, సిహెచ్. వెంకట రమణారెడ్డి యొక్క సర్వే నం. 739 మరియు కె. సదాశివయ్య యొక్క సర్వే నం. 740, **పడమర:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 752, 754, భూరెడ్డి సైదిరెడ్డి సర్వే నం. 746 మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం. 742. **సి)** సర్వే నం. 757, 750, 754, 753, 752, 751 మరియు 745లోని ఎ. 11-30 1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నం. 761 (ప్రభుత్వ భూమి), చదలపాక హనుమంత్‌రావు యొక్క సర్వే నం. 750 మరియు అనిపిరెడ్డి కనికిరెడ్డి యొక్క సర్వే నం. 751, 745. **దక్షిణం:** మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 757 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్స్ భూమి, **తూర్పు:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 743, 744 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్స్ భూమి, **పడమర:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 754, 753. **డి)** సర్వే నం. 756, 757, 754, 753, 752, 744, 742, 739 మరియు 737లోని ఎ. 12-17 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** సర్వేనం. 757& 750లోని జి. సాంబయ్య భూమి, **దక్షిణం:** వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్ మరియు సైదిరెడ్డికి చెందిన భూమి, **తూర్పు:** సర్వే నం. 753, 754లో మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన భూమి, **పడమర:** 30 అడుగుల రోడ్డు (రోడ్డు రైల్వే స్టేషన్ నుండి దామరచర్ల నుండి విష్ణుపురంకు వెళుతుంది) ii) **M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్**కు చెందిన నల్గొండ- 508 355, దామరచర్ల గ్రామం & మండలం వద్ద గల సర్వే నం. 756, 757, 754 & 753 లోని ప్లాంట్ & మెషినరీ

**GPS కోఆర్డినేట్స్: 16.71445 79.63935 స్వాధీనతా రకం: నిర్మాణాత్మక స్వాధీనత, MSTC ఆస్తి ID: UBINHYDSAM5206A**

**రిజర్వు ధర: రూ. 12,28,66,000.00 బయానా: రూ. 1,23,00,000.00**
**బిడ్ పెంపుదల మొత్తం: రూ. 12,50,000.00**

**బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: ఇ-వేలం ప్రారంభ సమయం వరకు**

రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కొరకు దిగువ సైట్స్ దర్శించండి. రిజిస్ట్రేషన్ సంబంధిత విచారణల కొరకు **ibapiop@mstcecommerce. com**కు ఇమెయిల్ చేయవలెను.బయానా చెల్లింపు/వాపసు సంబంధిత విచారణల కొరకు **ibapifin@mstcecommerce. com**కు ఇమెయిల్ చేయవలెను.రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:"www. mstcecommerce. com/auctionhome /ibapi/index.jsp".** మరియు "Buyer Guide for Login and Registration" క్లిక్ చేయండి.

**ఇ-వేలం తేది మరియు సమయం: 27-10-2023, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**

**తేది: 03-10-2023, ప్రదేశం: హైదరాబాద్.**
**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, SAM శాఖ హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**